# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

మార్చి 15, 2013

## సరిహద్దు దాటి వచ్చే ఉగ్రవాదంపై బీజేపి జాతీయ అధ్యక్షులు, శ్రీ రాజ్నాథ్ సింగ్ గారి ప్రకటన

పాకిస్తాను పార్లమెంటులో అఫ్జల్ గురును గురించి ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని భారత అంతరంగిక వ్యవహారాల్లో కలుగజేసుకొంటున్నట్టుగా ప్రకటిస్తూ, బీజేపి దానిని ఖండించింది. పాకిస్తాను భారత దేశంతో దాని దౌత్య సంబంధాలలో అన్నీ హద్దులనూ విడనాడి ప్రవర్తిస్తున్నది. భారత దేశంలో జరిగే అన్నీ రకాల ఉగ్రవాద చర్యలు పాకిస్తాను మద్దతుతోనే జరుగుతున్నాయని, అఫ్జల్ గురుపై తీర్మానాన్ని వారి జాతీయ అసెంబ్లీలో ఆమోదించడం ద్వారా ఆ దేశం ఉగ్రవాదులతో తమ సంబందాలను ధ్రువీకరిస్తున్నది.

దురదృష్టవశాత్తూ ఇప్పుడు పాలనలో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి ఉగ్రవాదులను ఎదుర్కోనేందుకు ప్రణాళికా లేదు, నిశ్చయమూ లేదు. పాకిస్తానునుండి ఉత్పన్నమయ్యే ఉగ్రవాద చర్యలను ఎదుర్కొనేందుకు ఎంత తీవ్రమైన చర్యలను తీసుకోవడానికైనా బీజేపి మద్దతు ఉంటుందని ప్రకటించాము, కానీ ప్రభుత్వం మమ్ము, ప్రజలను నీరుగార్చింది. యు.పి.ఎ. ప్రభుత్వం దానికున్న బలాన్ని బీజేపిని గురిపెట్టడానికే ఖర్చుపెట్టింది, అది అలా ఉగ్రవాదం నుండి దేశాన్ని కాపాడేందుకు దృష్టి సారించాలేకున్నది.

**వరుసగా జరిగిన సంఘటనలు, భారత సైనికుల సిరస్చేదనం నుండి హైదరాబాదు పేలుళ్ళు, శ్రీనగర్లో సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లపై దాడులు అన్నీ సరిహద్దు దాటి వస్తున్న ఉగ్రవాదాన్ని యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క చేతగానితనంను వెలుగులోకి తెస్తున్నాయి.** మన పట్టణాలను, ప్రజలను ఉగ్రవాడులనుండి కాపాడేందుకు యు.పి.ఎ ప్రభుత్వం ఎటువంటి నిఖార్సైన చర్యా చేపట్టలేదు.

**శ్రీనగర్ లో ఫిడాయిన్ దాడులను పురస్కరించుకొని పాకిస్తానుతో భారత దౌత్య వ్యవహారాల స్థాయిని తగ్గించాలని బీజేపి డిమాండు చేస్తున్నది. పాకిస్తాను అది భారత దేశం పై ఉగ్రవాద చర్యలు తమ భూమిపై నుండి జరగకుండా చూస్తామని 2004లో ఇచ్చిన హామీ ప్రకారం చర్యలు తీసుకొంటే తప్ప, దానితో ఇప్పుడు కేంద్రం తలపెట్టిన విశ్వాసం పెంచే చర్యలను ప్రస్తుతానికి వాయిదా వేయాలి.**

**పాకిస్తాను గనుక ఉగ్రవాద సంస్థలకు మద్ధతును ఆపకపోతే, భారత దేశం కూడా ఇస్లామాబాదు నుండి తమ హై కమిషనర్ ను వెనుకకి పిలవాలి. యు.పి.ఎ. ప్రభుత్వం పాకిస్తానుపై అనుసరిస్తున్న బుజ్జగింపులు ఉగ్రవాదుల,**

**ఇతర భారత వ్యతిరేక శక్తుల ధైర్యాన్ని పెంచాయి. ఉగ్రవాదులు వారి శిభిరాలను కూడగట్టుకొన్నారు, 2014లో ఆఫ్ఘనిస్తాను నుండి ఎన్.ఎ.టి.ఒ. (నాటో) సైన్యాన్ని తొలగిన తరువాత పరిస్తితి ఇంకా దారుణముగా తయారవ నున్నది.**

మన ప్రాంతంలో శాంతిని కాపాడడానికి ఉత్పన్నమవుతున్న పర్తిస్తితులను ఎదుర్కోవడానికి కావలసిన సామర్థ్యాన్ని సైన్యం పొందాలి. **దానికొరకు భారత సైన్యం యెక్క శక్తిని ఎక్కువ మందిని సైన్యంలో చేర్చుకోవడం, ఆధునీకరించడం ద్వారా పెంచేందుకు యు.పి.ఎ. ప్రభుత్వం కేంద్రీకరించాలి. ఎక్కువకాలం మనగలిగే శాంతిని నెలకొల్పాడం అనేది మనము శక్తివంతమైన స్తితిలో ఉంది సాధించాలి, బలహీనులుగా ఉంది కాదు.**

పాకిస్తాను పార్లమెంటులో చేసిన తీర్మానాన్ని మనసులో పెట్టుకొని బీజేపి ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే ఆ చర్యను భారత పార్లమెంటులో ఏకాభిప్రాయ ఒప్పందంతో ఖండించి, ఉగ్రవాదులపై పోరాటాన్ని కొనసాగిస్తామనే దాని నిశ్చయాన్ని నిరూపించాలి. ఆ తీర్మానాన్ని ప్రధాన మంత్రిగారు ప్రవేశపెట్టాలి.

పాకిస్తాను దాని ప్రవర్తనను మార్చుకోవాలనే వత్తిడి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసిన సమయం ఆసన్నమైనది. యు.పి.ఎ. ప్రభుత్వం దాని దౌత్య ప్రవృత్తిని ప్రదర్శించకపోతే ఉగ్రవాదులు భారత దేశాన్ని గాయపరుస్తూనే ఉంటారు.

**(ఒ.పి. కోహ్లి)**

కేంద్ర కార్యాలయ అధికారి